# శివరాత్రి జాగరణ

## [illegible] ఎన్నో అనుభూతి

చలి కాలం చలి శివశివ అంటోంది. భక్తుల స్నానాలతో కోనేరు వెచ్చబడింది. కోనేరుకు వెళ్ళలేని స్త్రీలు నూతుల్లో నిప్పులు వేసారు. 'శంకరా!' అన్న పాటలతో మైకులు దద్దరిల్లుతూ వుంటే, దానికి వులిక్కిపడి సూర్య భగవానుడు దుప్పటి తొలగించి దొంగ చూపులు చూస్తున్నాడు. ముడుచుకున్న మందారాలు మనదే ఆలస్యం అన్నట్లుగా రేకలు విప్పటం ప్రారంభించాయి. గుళ్ళో పువ్వులు, మారేడు పత్రి 'మన అవసరం ఇప్పుడే' అనుకుంటూ గలగల నవ్వుకుంటూ రాలిపడ్డాయి. మీ కంటే మేమే నయం అన్నట్లుగా తులసి కోటల్లో, మట్టి ప్రమిదల్లో గోరంత దీపాలు, కొండంత దీపాల్లై ప్రకాశిస్తున్నాయి. వాటిని చూచేసరికి నాలో నూతనోత్తేజం కల్గింది వెంటనే స్నానం కార్యక్రమం ముగించుకుని వీధిలోకి అడుగు పెట్టాను పది సంవత్సరముల తర్వాత నా స్వంత ఊరు శివరాత్రి శోభను చూద్దామని

స్త్రీలు పసుపు రాసుకుని స్నానాలు చేసిన తలలతో గర, గరమనే పట్టు చీరల శబ్దాలతో, చేతిలో పూల సబ్బలతో చంకలో చంటి పిల్లలతో భక్తి శ్రద్ధలతో గుడికి గుంపులు, గుంపులుగా వెడుతున్నారు.

మగవారు కూడా నుదుట వీభూది, కుంకుమ అలదుకుని చేత పిల్లల్ని పట్టుకుని స్త్రీలను అనుసరిస్తున్నారు

పిల్లలు అరటి పండ్ల కోసం పేచీ పెడుతూ "అమ్మా దేముడు ప్రసాదం ఎప్పుడిస్తాడు!" అని వేధించుకుతింటూ తిరునాళ్ళలో కొనుక్కుందుకు డబ్బులు ఇమ్మని పేచీ పెడుతున్నారు!

"డూ డూ బసవన్న అమ్మగారికి దండం పెట్టు, అయ్యవారికి దండం పెట్టు" అని సింగారించిన గంగిరెద్దును వూరేగిస్తున్నాడు గంగిరెద్దువాడు.

"అంబపల్కు, జగదాంబ పల్కు" అని డమరుకను చప్పుడు చేస్తూ యాచిస్తున్నాడు బుడ, బుడక్కలవాడు!

ప్రతీ శివాలయంలోను చెప్పలేనంత జన సందోహం ఆలయ ప్రాంగణమంతా నవపరిమళంతో నిండి వుంది.

త్వరగా దర్శనం ముగించుకుని కాఫీ త్రాగుదామని కంగారుపడే వారు కొందరు, లైనులో దూరి దర్శనం త్వరగా చేసుకుని బలహారాలు చేసుకుందుకు ఇంటికి వెళ్ళేవారు కొందరు, చెప్పులు విడిచినందువల్ల దైవ దర్శనం మీద నిలకడ లేనివారు, ఈ సందడిలోనే పాదరక్షలు తస్కరించేవారు, జేబులు కొట్టి కడుపులు నింపుకుందామనుకునేవారు. ఎవరి అడావిడిలో వారు వున్నారు. ఇదంతా నాకు తమాషాగ అనిపించింది. ఇలా సాయంత్రం వరకూ గుడి చాలా సందడిగా వుంది.

* * * * * *

సాయంత్రం అందరూ ఫలహారాలు ముగించుకుని బయట పడుతున్నారు. తాము ముందే నిర్ణయించుకున్న విధంగా జాగరణ చెయ్యటాన్కి 'నల్గురుతో పాటూ, నారాయణ అన్నట్లుగా వారితో పాటు నేను వున్నాను.

తెల్లవార్లూ పేకాట ఆడి జాగరణ చేయదల్చుకున్నవారు భార్యా, బిడ్డల్ని హరికథలకు పంపించి ఇంట్లో చెంబు. ముంత తెచ్చి పేకాట జోరుగా ఆడేస్తున్నారు.

సినిమా పిచ్చి వున్నవారు మొదటి ఆట, రెండవ ఆట మూడవ ఆట సినిమాలకు వెడుతున్నారు. సినిమా టిక్కెట్ల లైనులోనే జాగరణ చేసేస్తున్నారు. వారిలో కొందరు జేబులు తడుముకుని వెర్రి ముఖాలు వేస్తున్నారు ! వారిలో లతాంగులు మెడలు తడుముకుని తెల్ల ముఖం వేస్తున్నారు! పోకిరీ వాళ్ళు ఆడవారి మీద చెయ్యివేసి 'సారీ' అంటున్నారు పుణ్య కోసం జాగరణ చేద్దామనే వుద్దేశ్యంతో సినిమాకు వచ్చిన విషయం మర్చిపోయి!

"రాజుగారి బొచ్చు కుక్కలు కూడా జాగరణ చేస్తున్నాయి. వచ్చేపోయే జనాల్ని చూచి ఎవరు దొంగలో ఎవరు దొరలో తెలియక!!

స్త్రీలు గుమిగూడి గవ్వలు ఆడేసు కుంటున్నారు తన్మయత్వంగా శివరాత్రి జాగరణ ఆసరాగా తీసుకుని.

పడతులు రామశాస్త్రి గారి అరుగు మీద సభ చేసి. సరస సంభాషణలతో ఇరుగమ్మా- పొరుగమ్మా మీద ఆడిపోసుకుంటూ జాగరణ చేస్తున్నారు. వారి సంభాషణ విన్న నాకు నవ్వు వచ్చింది.

పందిట్లో శివరాత్రి సందర్భంగా మైకులో పాటలు వినబడు తున్నాయి.

"ఆరేసుకోబోయి పారేసు కున్నాను హరి హరి!", "కొందరికేమో జన్మకో శివరాత్రి మరి కొందరికేమో ప్రతి రాత్రి నవరాత్రి" మొదలైన పాటలతో, వన్స్‌మోర్ అనే కేకలతో అంతా రణ, గొణ ధ్వనిగా వుంది. శివరాత్రి అన్న సంగతి మర్చిపోయి. జాలీ రాత్రిగా కాలక్షేపం చేస్తున్నారు. "కలియుగం అంటే ఇదే కాబోలు" అనిపించింది నాకు.

* * * * * *

జాగరణలో ప్రధాన ఘట్టం హరి కథా కాలక్షేపం! అన్ని చూచి విసుగు చెందిన నేను హరికథా కాలక్షేపం



దుండి గణపతి (చాళుక్య శిల్పం)
ద్రాక్షారామం

## వినవయ్యా విభవలో....

"అనివార్య వరదలు
అవినీతి రాజకీయాలు
ఆగని ఉగ్రవాదుల ఉరకలు
ఆశలు చచ్చిన నిరుద్యోగులు
వినవయ్యా 'విభవ'లో మా విలాపాలు
తొలగించవయా మా వేదనలు
దండమయా దుండి గణపయ్యా"

-నిడమర్తి ఆదిలక్ష్మీ ప్రసాద్




దగ్గర చేరుకున్నాను.

ముందు నుండి ప్రచారం చేసిన హరిదాసు గారు రానే రాలేదు. ఆ టైముకి ఏవో ఎక్సూజులు చెపుతున్నారు నిర్వాహకులు. అదేమి శాపమో తెలియదు కాని ఊరు పొలి మేరలో అడుగు పెట్టే వరకూ పార్వతీ కల్యాణం చెపుదా మనుకున్న హరిదాసు లంతా వూర్లో అడుగు పెట్టేసరికి సీతాకల్యాణం చెపుతాము అంటారుట.

సుప్రసిద్ధు లైనటు వంటి, పలు బిరుదాంకితు లైనటువంటి హరిదాసు గారు వేదిక నలంకరించారు.

ముసలి– ముతక, పిల్ల– మేక, బీద– సాద, రాజా–పేద మొదలైన వారితో సభ నిండుగా వుంది.

హరిదాసు గారు కూడా గంభీరంగానే వున్నారు. చేతిలో చిడతలు, నుదుట కుంకుమ, మెడలో పూల మాల, చేతికి బంగారు కడియం, వేళ్ళకు వుంగరాలు, కాళ్ళకు గజ్జలతో. పట్టు బట్టలు ధరించి చూపరులకు వుల్లాసంగా కనబడు తున్నారు.

స్టేజి ఎక్కగానే ఒక్కసారి గొంతి గట్టిగా వుందో లేదో అని పరిశీలన చేశారు. అయితే గట్టి కథకులే అనిపించారు.

ప్రార్థనా గీతం ఆలపించారు. సినిమా పాట స్టైలులో. జనంలో వుత్సాహం అందుకుంది.

సీతా కల్యాణం కథ చెప్ప నారంభించారు. కథ మంచి పట్టులో వుండగా జనంలో కలకలం బయలు దేరింది. దానికి వైద్యం హరిదాసు గారికి బాగా తెలుసు కాబోలు, అంతే వెంటనే కథను చిన్న మలుపు తిప్పి పిట్ట కథను ప్రారంభించారు.

"మా వూళ్ళో ఒకసారి ఏమయిందంటే! ఓ శివరాత్రి జాగరణ నిమిత్తం హనుమంతుడు గుళ్ళో పురాణ కాలక్షేపం ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఆమడ దూరంలో రికార్డు డాన్సులు ప్రోగ్రాం జరుగు తోంది. అందులో "ఒకళ్ళైలా కోసం తిరిగాను దేశం", "లేలే నా రాజా" మొదలైన పాటలతో వాటికి అనుగుణంగా జోరుగా డాన్సులు చేస్తున్నారు. కుర్రకారు ఈలలు వేసి, గోల చేస్తున్నారు. హనుమంతుడికి ఈ పురాణ శ్రవణం విసుగు కల్గించిన దట. ఆయన గుడిలో నుండి వెళ్ళి ఆ రికార్డు డాన్సుల పందిట్లో కూర్చున్నాడట."

"ఏమయ్యా! హనుమంతా!! ఏమిటి ఇలా వేంచేశావు అన్నారుట." "ఏమి చెయ్య మంటారు. అస్తమాను ఆ పురాణం విని బోరుగా వుంది. ఉప్పిడి ఫలంది తిన్నట్టుగా వుంది. మరి నేనేమో "వుప్పు–కారం తింటున్నాను కదా!" అందుకే ఇక్కడకు వచ్చేసేను" అన్నాడుట హనుమంతుడు నసుగుతూ. అని హరిదాసు గారు మెడలో పూలదండను సవరించుకుంటూ విన్న వించేరు.

అంతే జనంలో వుత్తేజం కల్గింది. నవ్వులు, కరతాళ ధ్వనులుతో మిన్ను ముట్టాయి!

అసలు కథలో ప్రవేశించారు హరిదాసు గారు. చదివింపులు ప్రారంభించారు. జనం చదివింపులు– ఆశీర్వచనాలు జర్గు చున్నాయి. ఈ చదివింపులు. మనసులో అంచనా వేసుకున్న హరిదాసు గారు ఇంకా ఎటువంటి పిట్ట కథలు చెప్పి జనులను రంజింప చెయ్యాలా అని అనుకుంటూ అసలు కథలో ప్రవేశించారు హరిదాసు గారు. కథ చాలా బాగుంది. అయితే చెణుకులు లేక పోవటంతో జనం నిద్రాదేవి ఒడిలో వాలటాన్కి సిద్ధంగా వున్నారు.

"ఏమోయ్ నిన్నే! ఇలా రావోయ్! నిన్నే" అని హరిదాసు గారు ఒక్క గావుకేక పెట్టారు. ఆ దెబ్బతో అందరికీ మెలకువ వచ్చి హరిదాసు గారు చూపిన దిక్కు చూచారు!


"అలా అన్నాడండీ సుగ్రీవుడు" అన్నారు హరిదాసు గారు కొంచెం పాలు - మిరియాలు తీసుకుంటూ!

అందరికీ మెలకువ వచ్చింది. పకపకా పడి, పడి నవ్వారు జనాలు.

"ఒకసారి ఏమయిందంటే మా వూళ్ళో ఎమ్మెల్యే గారి ఇంట్లో మహా వైభవంగా వివాహం జరుగుతోంది. రాత్రి మూడు గంటల ఘుప్పు

## ఇ 'వేమన' పద్యాలు

### ధర్మ రక్షకుడు




ధర్మమరసిపూని ధర్మరాజాదులు
నిర్మలంపు కీర్తి నిలుపుకొనిరి
ధర్మమే నృపులకు తారకయోగంబు
విశ్వదాభిరామ వినురవేమ

నిముషాలకు ముహూర్తం. బ్రహ్మగారు కళ్ళు నులుముకుంటూ వచ్చి పెండ్లి తతంగం ప్రారంభించారు. మంత్రాలు చదువుతూ ఏవేవో చేయమని అందరికి పురమా యిస్తున్నారు బ్రహ్మగారు. మొత్తానికి పెండ్లి అయింది! బ్రహ్మగారు మూట- ముల్లె సర్దుకుని ఇంటికి వెళ్ళి పోయారు. బ్రహ్మ గారి భార్య మూట విప్పింది. ఆ బియ్యంలో మంగళసూత్రాలు తళతళా మెరుస్తున్నాయి. ఆమెకు గుండె ఆగినంత పని అయ్యింది.

"అయ్యో! ఇదేమి ఖర్మండీ మంగళ సూత్రాలు తెచ్చేసారు. ఏమి పెండ్లి చేయించేరండి" అని బ్రహ్మగారి భార్య నెత్తీ నోరు బాదుకుంది. అప్పుడు బ్రహ్మ గారికి పూర్తిగా మెలకువ వచ్చింది. "ఎలాగ ఇప్పుడు ఏమి చెయ్యాలి" అని గాబరా పడసాగారు బ్రహ్మగారు.

## శివరాత్రి జాగరణ

అప్పుడు ఆయన అర్ధాంగికి ఒక వుపాయం తోచింది! "మీరు ఒక పని చెయ్యండి" అని చెవిలో గుసగుసగా చెప్పారు.

ఈ సలహా బ్రహ్మగారికి బాగానే నచ్చింది. చీకటి పడే వేళకు పెండ్లి వారింటికి చేరుకున్నారు. అందరూ నిద్రలో జారుకున్న సమయంలో పెండ్లి కూతురు ఏ గదిలో ఎక్కడ పడుక్కుందో జాగ్రత్తగా గమనించి నెమ్మదిగా పెండ్లి కూతురు వున్న గదిలో ప్రవేశించి ముందుగా దీపం ఆర్పేసి, జాగ్రత్తగా తను గుర్తు పెట్టుకున్న ప్రకారం వెళ్ళి, గబగబా పుస్తె ముడి వేసి ఎవరూ చూడకుండా ఇంటికి చేరుకుని వంటికి పట్టిన చెమటను పై పంచతో తుడుచుకున్నారు.

ఇంతకీ జరిగిం దేమిటంటే ఆ చీకట్లో పెండ్లి కూతురు మెడలో పుస్తె కట్టడానికి బదులుగా, ఆ ప్రక్కన వున్న విధవ బామ్మగారి మెడలో కట్టారు బ్రహ్మగారు." ఇదండీ సంగతి. అని ముగించాడు బుర్ర గోక్కుంటూ.

జనమంతా ఘొల్లున నవ్వారు. బామ్మగార్లు సిగ్గుతో ముసుగులు ముందుకు లాక్కున్నారు. చదివింపులు తారస్థాయిని చేరుకున్నాయి. ఆశీర్వాదాలు దండీగానే జరిగాయి.

ఆయనకు మనస్ఫూర్తిగా సీతా కల్యాణం పూర్తిగా సవివరంగా చెప్పాలనే వుంది! కాని అసలు కథ వినే వాళ్ళెవరు?! మళ్ళీ కథను ప్రారంభించారు. కథ చక్కగా నడుస్తోంది.

కాని ప్రాజ్ఞులైన వారికి విసుగు వస్తోంది! "ఎప్పుడు వినే "సీతా కల్యాణమే" అని ఒక్కొక్కరే లేవటం మొదలు పెట్టారు. హరిదాసు గారికి అర్థమయి పోయింది. "ఇంక లాభం లేదు" అనుకుని "అప్పుడు సీతాదేవి రాముల వారిని చూచి ఎలా సిగ్గు పడింది అభినయించి చూపించి, నేటి సీత అయితే ఇలా అంటుంది అని ఇలా చెప్పడం ప్రారంభించారు.

"ఐ యామ్ ఎ డిస్కో డాన్సర్" అంటూ డిస్కో డాన్సు స్టెప్పులు వేశారు దాసుగారు.

ఆహా! ఇక వేరే చెప్పాలా! బయటకు వెళ్ళిన జనం, చుట్టు పక్కల వున్న జనం లోపలికి వచ్చారు. ఇంక చూడండి జనుల ఆనందానికి అవధు ల్లేవు.

"అమ్మలారా! అయ్యలారా!! కొంచెం సేపు ఓపికగా కూర్చుంటే మన కథా పూర్తవుతుంది- జాగరణ చెయ్యడం పూర్తవుతుంది. పుణ్యం- పురుషార్థం కూడా దక్కుతాయి! దయచేసి కూర్చోండి" అని మనవి చేసుకున్నారు హరిదాసు గారు. జనం అంతా సర్దుకుని చతికిల బడ్డారు. ఇంకా హరిదాసు గారు ఏమేమి తమాషాలు చేసి చూపిస్తారో చూద్దామని.

ఇదే సమయ మనుకుని హరిదాసు గారు కథను శాస్త్రయుక్తంగా చెపుతున్నారు.

కొంత సమయం గడిచే సరికి జనాలకి బోరు కొట్టింది కాబోలు ఒక్కొక్కరే వెళ్ళి పోతున్నారు.

హరిదాసు గారు పరిస్థితిని గ్రహించారు. అంతే కథను క్లుప్తంగా ముగించి తక్కున మంగళం పాడేసారు.

ఇదంతా గమనిస్తున్న పరమ శివుడు మూడవ కన్నే కాదు మిగిలిన రెండుకళ్ళూ మూసుకున్నారు.

తప్పయి పోయింది క్షమించు స్వామీ! "కూటి కోసం" అన్నట్టుగా ఏదో కూయవలసి వచ్చింది. మహాప్రభో శంకరా! ఈ నీ దాసుడ్ని క్షమించవయ్యా!!" అని సాష్టాంగ ప్రమాణం గావించారు హరిదాసు గారు!"

ఇంటికి ఎప్పుడు చేరుకున్నానో తెలియదు. శ్రీమతి ఇచ్చిన వేడి, వేడి కాఫీ గ్లాసు చేతికి తగిలేసరికి తెలిసింది శివరాత్రి జాగరణ పూర్తయి చాలా సేపయిందని! □